# అపొస్తలుల కార్యములలో పరిశుద్ధాత్మ మరియు యేసుక్రీస్తు ద్వారా దేవుని నియంత్రణ

## (The Control of God, by the Holy Spirit and Jesus Christ in Acts)

విశదీకరించబడిన వృత్తాంతమును చదువుటలో “ఎవరు అధికారములో ఉన్నారు?” అనే దానిని అర్థము చేసుకోవడమే ఒక ముఖ్య విషయమైయున్నది. ఇతివృత్త విజయమందు లేదా ముగింపువచ్చే సమయమునకు ఎవరు స్థిరమైన శ్రద్ధను కలిగియున్నారు? పేతురు, యోహాను మరియు ఆ తర్వాత అపొస్తలుడైన పౌలు యొక్క శక్తివంతమైన పనితో ఉద్రేక పూర్వకంగా పట్టబడటం చాలా తేలిక. అయితే లూకావ్రాసిన అపొస్తలుల కార్యముల గ్రంథము అపొస్తలులను గూర్చిన వృత్తాంతముగా మనము ఆలోచించగలము.

అపొస్తలుల కార్యముల చర్యలో దేవుని సన్నిధిని గూర్చి మనము జాగ్రత్తగా ఉండేలా లేఖనాల నుండి తీసుకొనబడిన క్రింది మాటలు ఈ పాఠముల వరుసలో ఉంచబడ్డాయి. ప్రపంచ సువార్తీకరణ పనిలో ఇది దైవత్వము యొక్క ప్రారంభ కథ (కొలొస్స. 2:9). ఈ గొప్ప సువార్తీకరణ వృత్తాంతములో మనం చదివే ఉపదేశకుల వర్తమానము చెల్లుబాటయ్యేలా వారు ప్రకృతి నియమాలను మార్చి వేసారు (హెబ్రీ. 2:2-4; రోమా 10:14,15).

తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తునకు మరియు పరిశుద్ధాత్మకు అధికారమిచ్చెను, కాని ఆయన తరచూ చురుకైన పాత్రనే పోషించాడు.

1:1. అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా, ఆజ్ఞాపించిన తరువాత

1:3. నలభై దినముల పాటు యేసు అపొస్తలులకు కనిపించెను.

1:4. తండ్రి వాగ్దానము చేసిన బహుమానము కొరకు కనిపెట్టుట.

1:7. కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు; వా టి ని తెలిసికొనుట మీ పని కాదు.

1:10. తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారి యొద్ద నిలిచిరి.

1:16. యూదాను గూర్చి పరిశుద్ధాత్మద్వారా పలికిన లేఖనము నెరవేరవలసియుండెను.

1:24. ప్రభువా, అపొస్తలత్వములో పాలుపొందుటకు నీవు ఏర్పరచుకొనిన వానిన కనబరచుము.

2:4. అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడ సాగిరి.

2:8. ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వారు మాటలాడుట విన్నారు.

2:23. దేవుడు నిశ్చయించిన సంకల్పమును బట్టి యేసు అప్పగింపబడెను.

2:24. దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను 33 వచనం. ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడెను.

2:36. యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను.

2:39. ప్రభువు పిలుచువారికి పాప క్షమాపణ మరియు పరిశుద్ధాత్మ సహవాసము వాగ్దానము చేయబడ్డాయి.

2:43. అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను.

2:47. ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.

3:6. పేతురు కుంటివాడైన మనుష్యునితో “నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని” చెప్పెను. 3:16; 4:7 చూడండి.

4:12. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్య లలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము.

4:28. ఏవి జరుగవలెనని నీ హస్తమును నీ (దేవుడు) సంకల్పమును ముందు నిర్ణయించెనో ఆ విధముగా వారు (యేసును చంపిరి) చేసిరి.

4:31. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవునివాక్యమును ధైర్యముగాబోధించిరి.

5:5. అననీయ యీ మాటలు వినుచునే పడి ప్రాణము విడిచెను. సప్పీరా 10వ.

5:12. ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలును మహత్కార్యములును అపొస్తలుల చేత చేయబడుచుండెను. 15, 16 వచనములు

5:19. ప్రభువు దూత రాత్రివేళ ఆ చెరసాల తలుపులు తీసి వారిని (అపొస్తలులను) వెలుపలికి తీసికొని వచ్చెను.

5:31. ఇశ్రాయేలునకు మారుమనస్సును పాప క్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతినిగాను రక్షకునిగానుతన దక్షిణ హస్త బలముచేత హెచ్చించియున్నాడు. 32 వచనము. అలాగే దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు హెచ్చించబడెను.

5:39. గమలీయేలు: ఈ ఆలోచనయైనను ఈ కార్యమైనను దేవుని వలన కలిగిన దాయెనా మీరు వారిని వ్యర్థపరచలేరు.

6:6. ఏడుగురు: అపొస్తలులు ప్రార్థన చేసి వారి మీద చేతులుంచిరి.

6:8. స్తెఫను ప్రజల మధ్య మహత్కార్యములను గొప్ప సూచకక్రియలను చేయు చుండెను. 10 వచనము. అతడు అగపరచిన జ్ఞానమును అతనిని ప్రేరేపించిన ఆత్మ.

6:15. సభలో కూర్చున్న వారందరు అతనివైపు తేరి చూడగా అతని ముఖము దేవ దూత ముఖమువలె వారికి కనబడెను.

7:56. స్తెఫను: ఆకాశము తెరవబడుటయు, మనుష్య కుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచుచున్నానని చెప్పెను.

8:6. సమరయలో ఫిలిప్పు సూచక క్రియలను చేసెను.

8:17. బాప్తిస్మము పొందిన సమరయుల మీద పేతురును యోహానునుచేతులుంచిరి. అప్పుడు వారు పరిశుద్ధాత్మను పొందిరి.

8:26. యెషయా గ్రంథము 53వ అధ్యాయమును ఐతియొపీయుడైన నపుంసకుడు గ్రహించేలా సహాయము చేయడానికి ప్రభువు దూత ఫిలిప్పును పంపించెను. 40 వచనము.

9:4. సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావు. 5-6 వచనములు.

9:10. అననీయకు ప్రభువు దర్శనమందు కనబడెను. 17వ వచనము.

9:34. పేతురు ఐనెయాతో అంటున్నాడు: "యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరచుచున్నాడు."

9:40. పేతురు, మృతిచెందిన స్త్రీ వైపుచూసి, "తబితా లెమ్మనగా" ఆమె లేచి కూర్చుండెను.

10:3. కొర్నేలి, నీ ప్రార్థనలును నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరెనని దేవుని దూత చెప్పెను. పేతురు అను మారు పేరు గల సీమోనును పిలిపించుట. 4-6 వచనములు.

10:11. ఆకాశము తెరవబడుట పేతురు చూచెను. చంపుకొని తినుమని వినబడెను.

10:19. ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకుచున్నారని ఆత్మ చెప్పెను.

10:33. ప్రభువు నీకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై యిప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని చెప్పెను.

10:44. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను. వారు భాషలతో మాట్లాడుచు దేవుని ఘనపరచుచుండిరి.

11:21. అంతియొకయలోనున్న అన్యజనులకు కుప్రీయులు కొందరును కురేనీయులు కొందరును సువార్తను ప్రకటించినప్పుడు ప్రభువు హస్తము వారికితోడైయుండెను.

11:28. వారిలో అగబు అను ఒకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరవు రాబోవు చున్నదని ఆత్మద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభ వించెను.

12:7. ఇదిగో ప్రభువు దూత అతని దగ్గర నిలిచెను; అతడుండిన గదిలో వెలుగు ప్రకాశించెను. దూత పేతురు ప్రక్కను తట్టి -త్వరగా లెమ్మని చెప్పి అతని లేపగా సంకెళ్లు అతని చేతుల నుండి ఊడిపడెను. దూత -నీ వస్త్రము పైన వేసికొని నా వెంబడి రమ్మని అతనితో చెప్పెను. 8-10, 17 వచనములు.

12:23. హేరోదు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను.

13:2. వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ -నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. 3 వచనము. అప్పుడు వారి మీద చేతులుంచి వారిని పంపిరి. 4 వచనము.

13:11. పౌలు ఎలుమతో: నీవు కొంత కాలము గ్రుడ్డివాడవై సూర్యుని చూడకుందువని చెప్పెను.

13:52. అంతియొకయలో అన్యుల నుండి వచ్చిన క్రైస్తవులు పరిశుద్ధాత్మతో నిండిన వారైరి.

14:3. ఈకొనియలో సూచక క్రియలు, అద్భుతములు జరుగుచుండెను.

14:8. లుస్త్రలో కుంటివాడు స్వస్థత పొందెను ఎందుకంటే, అతడు పౌలు ప్రకటించిన దానిలో విశ్వాసము కలిగియుండెను.

14:20. రాళ్లు రువ్వి పౌలు చనిపోయెనని అనుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి. అయితే అతడు లేచి పట్టణములో ప్రవేశించెను.

14:26. దేవుడు తమ ద్వారా జరిగించిన దాని గూర్చి నదంతయు మరియు ఆయన అన్యుల కొరకు విశ్వాస ద్వారమును ఎలా తెరిచెనో పౌలు మరియు బర్నబాలు తెలియజేసారు.

15:8. దేవుడు అన్యులకు పరిశుద్ధాత్మను ఇచ్చుట ద్వారా ఆయన వారిని అంగీకరిం చెనని తెలియపర్చాడు. 12వ వచనము. అద్భుత కార్యములు.

15:28. పత్రిక: ఈ అవశ్యమైన వాటికంటె ఎక్కువైన యే భారమును మీ మీద మోప కూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను.

15:32. యూదాయు సీలయు ప్రవక్తలైయుండిరి.

16:6. పౌలు మరియు అతని జతపనివారు ఆసియలో ప్రకటించకుండా ఆటంకపరచ బడిరి. 7 వచనము. అలాగే బితూనియలో కూడా ప్రకటించలేదు.

16:9. పౌలు దర్శనము: "నీవు మాసిదోనియకు వచ్చి మాకు సహాయము చేయుము."

16:14. ప్రభువు లూదియ హృదయమును తెరచెను గనుక పౌలు చెప్పిన మాటల యందు లక్ష్యముంచెను.

16:18. దయ్యము పట్టిన బానిసగా ఉన్న ఆమెతో: పౌలు, "నీవు ఆమెను వదలిపొమ్మని యేసుక్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నాను."

16:26. పౌలు మరియు సీలలు ఫిలిప్పీలోని చెరసాలలో ఉన్నారు అప్పుడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగెను, చెరసాల పునాదులు అదరెను, వెంటనే తలుపు లన్నియు తెరచుకొనెను, అందరి బంధకములు ఊడెను.

18:9. కొరింథులో రాత్రివేళ దర్శనమందు ప్రభువు పౌలుతో మాట్లాడెను: భయ పడకుము, నేను నీకు తోడై యున్నాను.

19:6. ఎఫెసులోని సంఘము: పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుట కును మొదలు పెట్టిరి.

19:11. దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములను చేయించెను; రోగులు స్వస్థత పొందారు మరియు దయ్యములు వదలిపోయెను.

20:10. ఐతుకు కిటికీలో నుండి క్రింద పడి చనిపోయెను. అయితే పౌలు అతడ్ని బ్రతికించెను.

20:22. ఆత్మ చేత బంధింపబడినవాడై, పౌలు యెరూషలేముకు వెళ్లెను. 23 వచనము. బంధకములును శ్రమలును కాచుకొనియున్నవని పరిశుద్ధాత్మ హెచ్చరించెను.

20:28. ఎఫెసులో నున్న పెద్దలతో: పరిశుద్ధాత్మ మిమ్మును అధ్యక్షలనుగా ఉంచెను.

21:4. ఆత్మ చేత ప్రేరేపించబడినవారై వారు పౌలును యెరూషలేముకు వెళ్ల వద్దని హెచ్చరించారు. 10,11 వచనములు. అగబు.

21:9. ఫిలిప్పు మరియు కన్యకలుగా ఉన్న నలుగురు కుమార్తెలు.

23:11. ప్రభువు పౌలు యొద్ద నిలుచుండి -ధైర్యముగా ఉండుము, యెరూషలేములో నన్ను గూర్చి నీవేలాగు సాక్ష్యమిచితివో ఆలాగున రోమాలోకూడ సాక్ష్యమియ్య వలసియున్నదని చెప్పెను.

27:23. సముద్రములో తుఫానులో పౌలు: "దేవుని దూత గడచిన రాత్రి నా యొద్ద నిలిచి-సౌలా, భయపడకుము; నీవు కైసరు ఎదుట నిలువవలసియున్నది; ఇదిగో నీతో కూడ ఓడలో ప్రయాణమై పోవుచున్న వారందరిని దేవుడు నీకు అనుగ్రహించియున్నాడని నాతో చెప్పెను." 31 వచనము.

28:5. అతడైతే ఆ విష జంతువును అగ్నిలో జాడించి వేసి, యే హానియు పొందలేదు.

28:8. పౌలు పొప్లి యొక్క తండ్రిని స్వస్థపరచెను. అలాగే మెలితే ద్వీపమందున్న ప్రతి ఒక్క రోగిని స్వస్థపరచెను. 9వ వచనము.

## అపొస్తలుల కార్యములలో పరిశుద్ధాత్మ వ్యక్తిగత పాత్ర

1:1,2. యేసుతాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు.

1:5. యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.

1:8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూది గంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

1:16. సహోదరులారా, యేసును పట్టుకొనిన వారికి త్రోవ చూపిన యూదాను గూర్చి పరిశు ద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసియుండెను. యేసును అప్పగించినది ఎవరో ఇది వారికి తెలియపరుస్తుంది.

2:4. అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాటలాడ సాగిరి.

2:17. అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించె దను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శన ములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు.

2:18. నా దాసుల మీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

2:33. కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చరింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు.

2:38. పేతురు-మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివారు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు.

4:8. పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై ప్రజల అధికారులారా, పెద్దలారా అని వారితో పలికెను.

4:31. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవునివాక్యమును ధైర్యముగాబోధించిరి.

5:3. అప్పుడు పేతురు -అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?

5:9. అందుకు పేతురు-ప్రభువు యొక్కఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవిం చితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టిన వారి పాదములు వాకిటనే యున్నవి; వారు నిన్నును మోసికొని పోవుదురని ఆమెతో చెప్పెను.

5:32. మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి.

6:3. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరుపొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము.

6:5. ఈ మాట జన సమూహమంతటకి ఇష్టమైనందునవారు, విశ్వాసముతోను పరిశుద్ధాత్మతోను నిండుకొనినవాడైన స్తెఫను, ఫిలిప్పు, ప్రొకొరు, నీకానోరు, తీమోను, పర్మెనాసు, యూదుల మత ప్రవిష్టుడును అంతియొకయవాడును అగు నీకొలాసు అను వారిని ఏర్పరచుకొనెను.

6:10. మాటలాడుటయందు అతడు అగపరచిన జ్ఞానమును అతని ప్రేరేపించిన ఆత్మను వారెదిరింపలేకపోయిరి.

7:51. ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారలారా, మీ పితరులవలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు.

7:55. అయితే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరి చూచి, దేవునిమహిమను యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచియుండుటయు చూచి,

8:15. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్థన చేసిరి.

8:17. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.

8:18. అపొస్తలులు చేతులుంచుట వలన పరిశుద్ధాత్మ అనుగ్రహింప బడెనని సీమోను చూచి...

8:19. నేనెవని మీద చేతులుంచుదునో వారు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధి కారము నాకియ్యుడని అడిగెను.

8:29. అప్పుడు ఆత్మ ఫిలిప్పుతో -నీవు ఆ రథము దగ్గరకు పరుగెత్తికొనిపోయి దానిని కలిసికొనుమని చెప్పెను.

8:39. వారు నీళ్లలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెను.

9:17. అననీయ వెళ్లి ఆ యింటప్రవేశించి, అతని మీద చేతులుంచి-సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టిపొంది, పరిశ ద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను.

9:31. కావున యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభి వృద్ధి నొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువునందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను.

10:19. పేతురు ఆ దర్శనమును గూర్చి యోచించుచుండగా ఆత్మ -ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకుచున్నారు.

10:38. అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించు చుండెను.

10:44. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్న వారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను.

10:45. సున్నతి పొందిన వారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు పరిశుద్ధాత్మ వరము అన్యజనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి.

10:47. అందుకు పేతురు -మనవలె పరిశుద్ధాత్మ పొందిన వీరు బాప్తిస్మము పొంద కుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా...

11:12. అప్పుడు ఆత్మ-నీవు భేదమేమియు చేయక వారితో కూడ వెళ్లుమని నాకు సెలవిచ్చెను. ఈ ఆరుగురు సహోదరులు నాతో కూడ వచ్చిరి; మేము కొర్నేలీ యింట ప్రవేశించితిమి.

11:15. నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను.

11:16. అప్పుడు-యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెను గాని మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురని ప్రభువు చెప్పిన మాట నేను జ్ఞాపకము చేసికొంటిని.

11:24. అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు; బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి.

11:28. వారిలో అగబు అను ఒకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరవు రాబోవు చున్నదని ఆత్మద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను.

13:2. వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ -నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను.

13:4. కాబట్టి వీరు పరిశుద్ధాత్మ చేత పంపబడినవారై సెలూకయకు వచ్చి అక్కడ నుండి ఓడ యెక్కి కుప్రకు వెళ్లిరి.

13:9. అందుకు పౌలు అనబడిన సౌలు పరిశుద్ధాత్మతో నిండినవాడై అతని తేరిచూచి

13:52. అయితే శిష్యులు ఆనందభరితులై పరిశుద్ధాత్మతో నిండినవారైరి.

15:8. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను.

15:29. ఈ అవశ్యమైన వాటికంటె ఎక్కువైన యే భారమును మీ మీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను.

16:16. ఆసియలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారి నాటంకపరచి నందున, వారు ఫ్రుగియ గలతీయ ప్రదేశముల ద్వారా వెళ్లిరి.

16:7. ముసియ దగ్గరకు వచ్చి బితూనియకు వెళ్లుటకు ప్రయత్నముచేసిరి గాని యేసు యొక్క ఆత్మ వారిని వెళ్లనియ్యలేదు.

19:2. పౌలు కొందరు శిష్యులను చూచి-మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారి నడుగగా వారు-పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.

19:6. తరువాత పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలు పెట్టిరి.

20:23. బంధకములును శ్రమలును నా కొరకు కాచుకొనియున్నవని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణములోను నాకు సాక్ష్యమిచ్చుచున్నాడని తెలియును.

20:28. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

21:4. మేమక్కడనున్న శిష్యులను కనుగొని యేడు దినములక్కడ ఉంటిమి. వారు-నీవు యెరూషలేములో కాలు పెట్టవద్దని ఆత్మద్వారా పౌలుతో చెప్పిరి.

21:11. అతడు మా యొద్దకు వచ్చి పౌలు నడికట్టు తీసికొని, తన చేతులను కాళ్లను కట్టుకొని -యెరూషలేములోని యూదులు ఈ నడికట్టుగల మనుష్యుని ఈలాగు బంధించి, అన్యజనుల చేతికి అప్పగింతురని పరిశుద్ధాత్మ చెప్పుచున్నాడనెను.

28:25. వారిలో భేదాభిప్రాయములు కలిగినందున పౌలు వారితో ఒక మాట చెప్పిన తరువాత వారు వెళ్లిపోయిరి. అదేదనగా. -మీరు వినుట మట్టుకు విందురు... అని పరిశుద్ధాత్మ యెషయా ప్రవక్త ద్వారా మీ పితరులతో చెప్పిన మాట సరియే.

ఈ పాఠము మీ సమాచారము కొరకు తయారు చేయబడింది గనుక ప్రశ్నలేమీ లేవు.